గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV


హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 134, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, బుధవారం - 19- జూన్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఏపీలో సంక్షేమ పథకాల పేర్లు మార్పు..




అమరావతి: ఏపీలో అధికారం మారింది. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. దీంతో పాత ప్రభుత్వం అమలు చేసిన పథకాల పేర్ల మార్పు మొదలైంది. ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జగనన్న విద్యాదీవెనగా కొనసాగుతున్న పథకాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌గా మార్చారు. వైఎస్ఆర్ కల్యాణమస్తు పథకం చంద్రన్న మిగతా..2లో

## ఏటీసీలుగా ఐటీఐల అప్‌గ్రేడ్... మల్లేపల్లి ఐటీఐలో రేవంత్ రెడ్డి శంకుస్థాపన



- సమాజం చాలా వేగంగా అధునాతన టెక్నాలజీ వైపు దూసుకెళ్తోందన్న రేవంత్ రెడ్డి
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ
- మారిన పరిస్థితులకు అనుగుణంగా ఏటీసీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడి


హైదరాబాద్ : సమాజం చాలా వేగంగా అధునాతన టెక్నాలజీ వైపు దూసుకెళ్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మల్లేపల్లి ఐటీఐలో అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ)కు మిగతా..2లో

## నీట్ పరీక్ష అవకతవకలపై సుప్రీంకోర్టులో విచారణ.. ఎన్‌టీఏకు మొట్టికాయ!




ఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై దాఖలైన పిటీషన్‌లను తాజాగా సుప్రీం కోర్టు విచారించింది. ఈ సందర్భంగా అభ్యర్థులకు దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహించే నేషనల్ . మిగతా..2లో

## ఇకపై జీవిత భాగస్వాముల ఇమ్మిగ్రేషన్ సులభతరం.. అమెరికా గుడ్‌న్యూస్!



ఢిల్లీ : అమెరికా పౌరసత్వం పొందిన వలస జీవులకు అక్కడి ప్రభుత్వం గొప్ప సడలింపు ఇవ్వబోతోంది. సరైన ధృవీకరణ పత్రాలు లేని జీవిత భాగస్వాములకు శాశ్వత నివాస హోదా (గ్రీన్‌కార్డ్) కల్పించే ప్రక్రియను సులభతరం చేయబోతోంది. ఈ మేరకు అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం ఒక కొత్త . మిగతా..2లో

## డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి ఏపీ సచివాలయానికి పవన్.. దారిపొడవునా అలా స్వాగతం...



అమరావతి: ఏపీ సచివాలయానికి చేరుకున్నారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆయన సచివాలయానికి చేరుకున్న వెంటనే సెక్రటరీలు, పోలీసు ఉన్న తాధికారులు ఘనస్వాగతం పలికారు. సచివాలయం లో అడుగు పెట్టిన వెంటనే పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మిగతా..2లో

## 'మోదీ బెదిరిపోరు'.. చైనాకు తైవాన్ కౌంటర్లు



ఇటీవల మూడోసారి ప్రధాని అయిన మోదీకి తైవాన్ అధ్యక్షుడి అభినందనలు
స్పందించి ధన్యవాదాలు చెప్పిన ప్రధాని..
ఆక్షేపించిన చైనా.. తాజాగా కౌంటర్లు ఇచ్చిన తైవాన్

ఢిల్లీ : భారత ప్రధానిగా మూడవసారి ఎన్నికైన నరేంద్ర మోదీకి తైవాన్ ప్రెసిడెంట్ లై చింగ్-తే అభినందనలు తెలియజేయడం, ధన్యవాదాలు చెబుతూ మోదీ రిప్లై ఇవ్వడాన్ని చైనా ఆక్షేపించింది.

## బెంగాల్ రైలు ప్రమాదంపై మోడీ ప్రభుత్వానికి కాంగ్రెస్ 7 ప్రశ్నలు



ఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం కారణంగా 10 మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై ప్రతిపక్ష పార్టీలు ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారతీయ రైల్వే నిర్వహణలో 'నేరపూరిత నిర్లక్ష్యం' పేరుతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఏడు ప్రశ్నలను సంధించారు. బాలాసోర్‌లో ఘోర ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క కిలోమీటర్ కూడా కవచ్ సిస్టమ్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదని ఖర్గే ప్రశ్నించారు. అలాగే, రైల్వేలో దాదాపు 3 లక్షల ఖాళీ పోస్టులు గత దశాబ్ద కాలంలో . మిగతా..2లో


## ఏపీలో రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉపఎన్నికల షెడ్యూల్ విడుదల




ఎన్నికల ముందు వైసీపీని వీడిన ఎమ్మెల్సీలు సి.రామచంద్రయ్య, ఇక్బాల్
టీడీపీలో చేరిన ఇద్దరు ఎమ్మెల్సీలపై మండలి చైర్మన్ అనర్హత వేటు
ఆ రెండు స్థానాలకు జులై 12న ఉప ఎన్నికలు

అమరావతి: ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు మిగతా..2లో

## ఈనెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు



అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 21, 22 తేదీల్లో జరుగనున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నెల 24 నుంచి జరుగు తాయని ప్రకటి చినప్పటికీని సమా వేశాల తేదీని ముందుకు జరి పారు. సమావేశాల మిగతా..2లో

# గంగా మాత దత్త పుత్రున్ని

- గంగా మాత నన్ను దత్తత తీసుకుంది.. వారణాసిలో తిరిగి గెలుపుపై మోదీ కృతజ్ఞతలు
- ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తాను
- పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల
- 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారి




వారణాసి: గంగా మాత తనను దత్తత తీసుకుందని, తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండించేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన మిగతా..2లో

## నేను కోరుకున్నట్టుగానే జరుగుతోంది: నారా భువనేశ్వరి



- ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి
- అద్భుతమైన ప్రజాపాలన మొదలైందన్న నారా భువనేశ్వరి
- ఇన్నాళ్లు అశాంతితో బతికిన ప్రజల మనసులు తేలికపడ్డాయని వెల్లడి
- ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుందని ధీమా

## వయనాడ్ నుంచే ప్రియాంక పోటీ ఎందుకంటే..?




ఢిల్లీ: దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. అయినా మరోసారి ఎన్నికల అంశం తెరపైకి వస్తోంది. దానికి కారణం వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వయనాడ్ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీచేసి గెలిచారు.

## మోదీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో



మోదీ ప్రభుత్వం మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశముందన్న రాహుల్ గాంధీ
ఎలాంటి వివక్ష లేకుంటే ఇండియా కూటమి మెజార్టీ దక్కించుకునేదని వ్యాఖ్య
చేతులు కట్టేసిన పరిస్థితుల్లో పోరాడామన్న రాహుల్ గాంధీ

ఢిల్లీ : ఎన్డీయే కూటమిలోని నేతలు కొంతమంది తమతో టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఓ ఇంగ్లీష్ పత్రికకు ఇచ్చిన మిగతా..2లో

## ఏటీసీలుగా ఐటీఐల అప్‌గ్రేడ్... మల్లేపల్లి ఐటీఐలో రేవంత్ రెడ్డి శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

మల్లేపల్లి ఐటీఐలో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ల (ఏటీసీ)కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. ప్రపంచ అవసరాలకు సరితూగేలా శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు ఏటీసీలు ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేటు రంగంలోని ఇతర ఉద్యోగాలు అందిపుచ్చుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉంటే ప్రభుత్వ ఉద్యోగాల వైపు మాత్రమే చూడరని పేర్కొన్నారు. నైపుణ్యం లేకుండా కేవలం సర్టిఫికెట్ ఉంటే ప్రయోజనం లేదన్నారు. కాగా, ఐటీఐలను ఆధునికీకరించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇందుకు రూ.2,324 కోట్ల నిధులను కేటాయించింది. వీటితో ఐటీఐలను అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయాలని నిర్ణయించారు. తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయనున్నారు. ఏటీసీలుగా మార్చేందుకు టాటా టెక్నాలజీస్‌తో ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుంది.

## నీట్ పరీక్ష అవకతవకలపై సుప్రీంకోర్టులో విచారణ.. ఎన్‌టీఏకు మొట్టికాయ!

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా అభ్యర్థులకు దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)పై సుప్రీంకోర్టు మండిపడింది. ఈ ప్రక్రియలో ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా దానిని పూర్తిగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. "పరీక్ష నిర్వహించే ఏజెన్సీగా మీరు న్యాయంగా వ్యవహరించాలి. పొరపాటు జరిగితే.. అవును, ఇది పొరపాటు అని చెప్పండి. కనీసం మీ పనితీరుపై విశ్వాసాన్ని కలిగిస్తుంది" అని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్‌లతో కూడిన ధర్మాసనం ఎన్‌టీఏకు తెలిపింది. దేశంలోనే అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే కష్టాన్ని ఏజెన్సీ మరచిపోకూడదని సుప్రీంకోర్టు సమాజానికి మరింత హాని కలిగిస్తాడు" అని పేర్కొంది. ఈ కేసులో తదుపరి టు పేర్కొంది. "వ్యవస్థను మోసం చేసిన వ్యక్తి డాక్టర్ అవుతాడని అనుకోండి. అప్పుడు అతవిచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలాఉంటే.. నీట్ పరీక్షలో అవకతవకలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దేశవ్యాప్తంగా పరీక్ష నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## 'మోదీ బెదిరిపోరు'.. చైనాకు తైవాన్ కౌంటర్లు

మొదటి పేజి తరువాయి

తైవాన్ ప్రెసిడెంట్ లై చింగ్-తే అభినందనలు తెలియజేయడం, ధన్యవాదాలు చెబుతూ మోదీ రిప్లై ఇవ్వడాన్ని చైనా ఆక్షేపించింది. తైవాన్ అధికారుల రాజకీయ వ్యూహాలను ప్రతిఘటించాలని చైనా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అయితే చైనా వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ తైవాన్ తాజాగా స్పందించింది. చైనాను చూసి నరేంద్ర మోదీ లేదా లై చింగ్ బెదిరిపోరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. తైవాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి టిన్ చుంగ్-క్వాంగ్ ఈ మేరకు మంగళవారం స్పందించారు. మోదీ-లై చింగ్ మధ్య సంభాషణను చైనా తప్పుబట్టడాన్ని ఆయన ఖండించారు. "మూడవసారి ప్రధానిగా ఎన్నికైన మోదీకి నూతన ప్రెసిడెంట్ లై చింగ్-తే 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. మోదీ కూడా ఎక్స్ వేదికగానే స్పందించారని అనుకుంటున్నాను. ఒకరికొకరు అభినందనలు చెప్పుకోవడం చాలా సాధారణ విషయం. ఇతరులు దీనిపై ఎందుకు స్పందిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఇద్దరి అభినందనల మధ్య కలగజేసుకోవడం అసమంజసం" అని టిన్ చుంగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా పేరు ఎత్తకుండానే ఆయన కౌంటర్ ఇచ్చారు. మోదీ, తమ అధ్యక్షుడు ఏమాత్రం భయపడబోరని తాను చెప్పదలచుకున్నానని అన్నారు.

## ఇకపై జీవిత భాగస్వాముల ఇమ్మిగ్రేషన్ సులభతరం.. అమెరికా గుడ్‌న్యూస్!

మొదటి పేజి తరువాయి

సరైన ధృవీకరణ పత్రాలు లేని జీవిత భాగస్వాములకు శాశ్వత నివాస హోదా (గ్రీన్‌కార్డ్) కల్పించే ప్రక్రియను సులభతరం చేయబోతోంది. ఈ మేరకు అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టనున్నారని అమెరికా అధ్యక్ష కార్యాలయం 'వైట్ హౌస్' ప్రకటించింది. అమెరికన్ పౌరుల్లో చాలా మందికి తలనొప్పిగా మారిన ఈ సమస్యను పరిష్కరించాలని, సులభ ప్రక్రియ ద్వారా శాశ్వత నివాసానికి అనుమతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించింది. కాగా ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బైడెన్ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్టు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కొత్త నిబంధనలతో శాశ్వత నివాస అర్హత పరిధి ఏమాత్రం పెరగదు. అయితే ఇప్పటికే అర్హత పొందినవారి నివాస హోదా క్రమబద్ధీకరణను వేగవంతం చేస్తుంది. ముఖ్యంగా అప్లికేషన్ ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారు దేశం విడిచి వెళ్లాలనే రూల్‌ను తొలగించింది. నూతన నిబంధనల ప్రకారం.. అమెరికాలో కనీసం పదేళ్ల నివాసం, జూన్ 17, 2024 లోగా అమెరికా పౌరుడిని వివాహం చేసుకోవడం అర్హతలుగా ఉన్నాయి. ఈ సడలింపు ద్వారా దాదాపు 500,000 మంది అమెరికాలో శాశ్వత నివాసం పొందుతారని అంచనాగా ఉంది. అదనంగా 50 వేల మంది అమెరికా పౌరుల సవతి పిల్లలు కూడా అర్హత సాధించవచ్చునని కథనాలు పేర్కొంటున్నాయి. కాగా అమెరికా శాశ్వత నివాస హోదా పొందినవారు అక్కడ ఉద్యోగం చేయడానికి అనుమతి ఉంటుంది. అంతేకాదు అమెరికాలో శాశ్వత నివా నివాసం (గ్రీన్‌కార్డు) పొందిన వ్యక్తులు పౌరసత్వం స దరఖాస్తు కోసం మూడేళ్ల వరకు అమెరికాలో నివసించే హక్కు కూడా కల్పిస్తారు. ఇక శాశ్వతకోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా ఇమ్మిగ్రేషన్ విధానాల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందేనంటూ రిపబ్లికన్ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆయన ఆలోచనలకు భిన్నంగా బైడెన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## ఏపీలో రెండు ఎమ్మెల్సీ స్థానాల ఉపఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటి పేజి తరువాయి

ఇటీవల వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన ఎమ్మెల్సీలు సి.రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్ పై మండలి చైర్మన్ అనర్హత వేటు వేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నికకు జూన్ 25న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల దాఖలుకు జులై 2వ తేదీ తుది గడువు. నామినేషన్లు ఉపసంహరించుకునేందుకు జులై 5 వరకు అవకాశం ఉంటుంది. జులై 12న పోలింగ్ నిర్వహించి, అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు.

## ఈనెల 21 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజి తరువాయి

ఈ నెల 24 నుంచి జరుగు తాయని ప్రకటి చినప్పటికీని సమా వేశాల తేదీని ముందుకు జరి పారు. సమావేశాల మొదటి రోజు కొత్తగా ఎన్నికైన 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకార , మరుసటి రోజు శాసనసభ స్పీకర్ , డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుందని తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెండోసారి పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పోటీ చేసి మొదటి సారి అధికారంలో రాగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగా పోటీచేసి ఓడిపోయింది. వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం 175కు 151 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టింది. టీడీపీ 23 స్థానాలతో, జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి రెండో సారి పోటీ చేసి అనూహ్య ఫలితాలను సాధించింది. 164 స్థానాల్లో కూటమి గెలుపొందగా వైసీపీ 11 స్థానాలకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హోదాను కోల్పోయింది.

## నేను కోరుకున్నట్టుగానే జరుగుతోంది: నారా భువనేశ్వరి

మొదటి పేజి తరువాయి

తాను కోరుకున్నట్టుగానే అద్భుతమైన ప్రజా తీర్పుతో ప్రజా పాలన మొదలైందని పేర్కొన్నారు. "నాడు నిజం గెలవాలి కార్యక్రమంలో ప్రజల ఆవేదన చూశాను, బాధలు విన్నాను, ఇబ్బందులు తెలుసుకున్నాను. ఇవాళ రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచినంత సంతోషంలో ఉన్నారు, స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నారు, తమ అభిప్రాయాలను చెప్పగలుగుతున్నారు. నాడు తమకు జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ, తాము అనుభవించిన క్షోభపై గళం విప్పుతున్నారు. నాడు అశాంతితో బతికిన ప్రజల మనసులు నేడు తేలికపడ్డాయి. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్తుపై ధైర్యంగా ఉన్నారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఇది నా మనసుకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుంది. కూటమి ప్రభుత్వంలో, చంద్రబాబు గారి పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుంది. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయి. చంద్రబాబు గారి దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం ప్రాజెక్టు సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు వేస్తుంది. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచి చేయాలనే చంద్రబాబు గారి సంకల్పం నెరవేరుతుంది. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుంది. ప్రజలే సుప్రీం అని చాటి చెప్పిన తిరుగులేని తీర్పుతో ఇక కౌరవ సభ స్థానంలో గౌరవ సభ కొలువుదీరుతుంది. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందన్న పూర్తి నమ్మకం నాకుంది" అంటూ నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు.

# ఏపీలో సంక్షేమ పథకాల పేర్లు మార్పు..

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జగనన్న విద్యాదీవెనగా కొనసాగుతున్న పథకాన్ని పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌గా మార్చారు. వైఎస్ఆర్ కల్యాణమస్తు పథకం చంద్రన్న పెళ్లి కానుకగా మారింది. వైఎస్ఆర్ విద్యోన్నతి పథకం పేరును ఎన్టీఆర్ విద్యోన్నతిగా మారుస్తూ ఆదేశాలు ఇచ్చారు. జగనన్న విదేశీ విద్యా దీవెన ఇకపై అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధిగా మారనుంది. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకం సివిల్ సర్వీస్ పరీక్ష ప్రోత్సాహకాలుగా కొనసాగనుంది. ఈ మేరకు ఏపీలో కలెక్టర్లకు గ్రామ, వార్డు సచివాలయశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఏపీ రాజముద్ర ఉన్న సర్టిఫికెట్లు మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. 2019-24 మధ్య వచ్చిన కొత్త పథకాల పేర్లు తొలగించాలని సూచించారు. కొత్త పేర్లు వచ్చేవరకు సాధారణ పేర్లు వాడాలని పేర్కొంది. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పార్టీ జెండా రంగులు తీసేయాలని ఆదేశించింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో స్కీమ్స్ అమలు చేసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో మళ్లీ పాత పేర్లనే తీసుకొస్తూ సాంఘిక సంక్షేమ శాఖ జీవో విడుదల చేసింది. ఆ మేరకు వెబ్‌సైట్లు, ఇతర చోట్ల మార్పులు చేయాలని ఆదేశించింది.



జగన్ సర్కార్ హయాంలో పథకాలు పేర్లు ం మార్పు చేసిన పథకాల పేర్లు

జగనన్న విద్యాదీవెన - పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, వైఎస్ఆర్ కల్యాణమస్తు - చంద్రన్న పెళ్లి కానుక, వైఎస్ఆర్ విద్యోన్నతి - ఎన్టీఆర్ విద్యోన్నతి జగనన్న విదేశీ విద్యా దీవెన- అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం- సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్,

ఆ సర్టిఫికెట్లనే వాడండి

ఎలక్షన్ కోడ్ సమయంలో గ్రామ, వార్డు సచివాలయాలకు ఇచ్చిన హైసెక్యూరిటీ పేపర్లను మాత్రమే ప్రస్తుతం ఉపయోగించాలని గ్రామ, వార్డు సచివాలయ శాఖ తాజా ఉత్తర్వులు జారీచేసింది. హైసెక్యూరిటీ పేపర్ పై ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఫొటో కలిగి ఉన్న సర్టిఫికెట్ ను మాత్రమే వినియోగించాలని ఆదేశించింది. 2019 మే నెలకి ముందు ప్రారంభమై, 2019 - 2024 మధ్య కొనసాగించని ప్రభుత్వ పథకాల పేర్లు మరల 2019లో ఎలా ఉండేవో ఆ విధంగా మార్పు చేయాలని పేర్కొంది. 2019-24 మధ్యలో ప్రారంభమైన కొత్త పథకాల పేర్లను వెంటనే తొలగించి, కొత్తగా పేర్లు పెట్టే వరకు సాధారణ పేరును మాత్రమే ఉపయోగించాలని గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఆదేశించింది. ఏపీ ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్లలో పార్టీ జెండా రంగులను తీసివేయాలని ఆదేశించింది. పాస్ పుస్తకాలపై, లబ్ధిదారుల కార్డులపై, ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన సర్టిఫికెట్లపై పార్టీ జెండాలకు సంబంధించిన రంగులు ఉన్నట్టయితే వాటిని వెంటనే నిలుపుదల చేయాలని పేర్కొంది.

# గంగా మాత దత్త పుత్రుణ్ని

మొదటి పేజి తరువాయి

ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండించేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు. పీఎం-కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికల్లో రికార్డు

ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచంలోనే అత్యధి సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్య వాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాదరణ తీర్పునిచ్చారని కొనియాడారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు.

దేశ భవిష్యత్తులో వ్యవసాయానిదే కీలక పాత్ర

ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం




ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు.

# వయనాడ్ నుంచే ప్రియాంక పోటీ ఎందుకంటే..?

మొదటి పేజి తరువాయి

దానికి కారణం వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వయనాడ్ నుంచి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీచేసి గెలిచారు. అదే సమయంలో ఆయన రాయ్‌బరేలీ నుంచి కూడా గెలవడంతో.. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఒకచోట నుంచే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. దీంతో రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా కొనసాగాలని రాహుల్ గాంధీ నిర్ణయించుకున్నారు. దీంతో వయనాడ్ స్థానానికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉత్తరప్రదేశ్ దేశ రాజకీయాల్లో చాలా కీలకమైన రాష్ట్రం. అత్యధిక లోక్‌సభ స్థానాలు ఈ రాష్ట్రంలోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ యూపీలోని రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా కొనసాగేందుకు ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. మరోవైపు యూపీతో గాంధీ కుటుంబానికి ఉన్న అనుబంధం నేపథ్యంలో రాహుల్ ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. అదే సమయంలో రాహుల్ గాంధీ రాజీనామా చేయనున్న వయనాడ్ స్థానం నుంచి ఆయన సోదరి ప్రియాంకగాంధీ పోటీచేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే వెల్లడించారు. అసలు వయనాడ్ నుంచి ప్రియాంక ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారనేది ఆసక్తిగా మారింది. అసలు ప్రియాంక నిర్ణయం వెనుక కారణాలు ఏమిటో తెలుసుకుందాం.

2004 నుంచి ప్రచారంలో.. : ప్రియాంక గాంధీ ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయకపోయినా.. ఆమె 2004 నుండి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. సరిగ్గా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం మొదలుపెట్టిన 20 సంవత్సరాల తర్వాత తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయనున్నారు. వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ప్రియాంక గాంధీ గెలిస్తే గాంధీ కుటుంబం నుంచి పార్లమెంట్‌లో సంఖ్య పెరగడంతో పాటు.. కాంగ్రెస్‌కు బలం పెరుగుతుంది. ఇటీవల కాలంలో చాలా మంది బలమైన నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడారు. ఈక్రమంలో ప్రియాంక ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీచేయాలని.. తద్వారా కాంగ్రెస్‌కు అదనపు బలం చేకూరుతుందని పార్టీ శ్రేణులు కోరుతూ వచ్చారు. అయితే రాహుల్ గాంధీ వయనాడ్ స్థానానికి రాజీనామా చేయడంతో ప్రియాంక ఎప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీచేస్తారనే ప్రశ్నకు సమాధానం దొరికినట్లైంది. రాహుల్ గాంధీ ఖాళీ చేస్తున్న స్థానంలో అదే కుటుంబానికి చెందిన వ్యక్తిని పోటీకి పెట్టడం ద్వారా సులభంగా గెలవడంతో పాటు.. దక్షిణాదిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు వీలవుతుందనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రియాంక వయనాడ్ బరిలో దింపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ప్రియాంక ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీచేస్తారనే చర్చ మొదలైంది. ఆమె పోటీచేయాలంటూ కార్యకర్తలు వివిధ ప్రాంతాల్లో పోస్టర్లు వేశారు. మరోవైపు ప్రియాంక ప్రచారానికి వెళ్లినచోట అక్కడి కార్మికులు, స్థానికులు ఆమెను తమ ప్రాంతం నుండి ఎన్నికల్లో పోటీ చేయాలని అభ్యర్థించేవారు. ఎన్నికల్లో పోటీ గురించి ప్రియాంకను ప్రశ్నించినప్పుడల్లా.. ఆమె ఏదో ఒకవిధంగా తప్పించుకునేవారు. కాంగ్రెస్ అధిష్టానం సైతం ఆ ప్రశ్నకు సమాధానం దాటవేస్తూ వచ్చింది. సోనియా గాంధీ రాజ్యసభకు వెళ్లినప్పటి నుంచి.. రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం నుంచి ప్రియాంక గాంధీ పోటీచేస్తారనే ప్రచారం జరిగింది. మరోవైపు రాహుల్ గాంధీ అమేథి నుంచి పోటీకి దూరంగా ఉంటే ఆ స్థానంలో ప్రియాంక పోటీచేస్తారనే చర్చ జరిగింది. చివరకు రాహుల్ రాయ్‌బరేలీ నుంచి పోటీచేయగా.. అమేథి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కెఎల్ శర్మ పోటీ చేశారు. దీంతో ప్రియాంక పోటీకి సంబంధించిన చర్చకు తెరపడింది. మళ్లీ ఇప్పుడు రాహుల్ వయనాడ్ ఎంపీ స్థానానికి రాజీనామా చేయడంతో ఆ స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక పోటీచేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

తొలిసారిగా.. : కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయనున్నారు.

కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగే ఉప ఎన్నికలో ఆమె పోటీచేస్తారు. రాయ్‌బరేలీతో గాంధీ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని.. అందుకే రాహుల్ రాయ్‌బరేలీ స్థానాన్ని ఎంచుకున్నారని కాంగ్రెస్ చెబుతోంది. మరోవైపు రాహుల్‌ను రెండోసారి ఎంపీగా ఎన్నుకున్న వయనాడ్ ప్రజల సంగతేమిటి అని బీజేపీ ప్రశ్నిస్తోంది. ప్రియాంక గాంధీ గతంలో ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ అనేక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార బాధ్యతలను నిర్వర్తించారు. 2017 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రియాంక కీలకంగా వ్యవహరించారు. సమాజ్‌వాదీ పార్టీతో పొత్తు కుదుర్చుకోవడంలో ప్రియాంక ముఖ్య భూమిక పోషించారు. 2018లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రుల ఎంపికలో ప్రియాంక కీలక పాత్ర పోషించారు. 2020లో రాజస్థాన్‌లో సచిన్ పైలట్ తిరుగుబాటు చేసినప్పుడు ప్రియాంక రంగంలోకి దిగి సచిన్ పైలట్‌ను శాంతింపజేశారు. ఇలా కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలను ప్రియాంక నిర్వర్తించారు. ప్రస్తుతం వయనాడ్ పార్లమెంట్ స్థానం నుంచి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయనున్నారు. అయితే వయనాడ్ స్థానానికి ఉప ఎన్నిక కోసం ఇంకా నోటిఫికేషన్ రావాల్సిఉంది.

## మోదీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో

మొదటి పేజి తరువాయి

ఓ ఇంగ్లీష్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... నరేంద్రమోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశముందన్నారు. కూటమి బలహీనంగా ఉందని... కాబట్టి ఏ చిన్న సమస్య తలెత్తినా ప్రభుత్వం కూలిపోవచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విద్వేషాలను వ్యాప్తి చేసి... ఫలితాలను పొంది ఉండవచ్చునని వ్యాఖ్యానించారు. కానీ ఈసారి ప్రజలు ఆ ఆలోచనను తిరస్కరించారని పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేని పరిస్థితులు ఉంటే కనుక తమ ఇండియా కూటమి తప్పకుండా మెజార్టీ దక్కించుకొని ఉండేదని వ్యాఖ్యానించారు. చేతులు కట్టేసిన పరిస్థితుల్లో తాము పోరాడామన్నారు. అలాంటి సమయంలో ప్రజలు ఇండియా కూటమికి మంచి స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. బీజేపీ పదేళ్లుగా అయోధ్య గురించే మాట్లాడుతూ వస్తోందని... కానీ అదే అయోధ్యలో ఆ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మెజారిటీ సాధించడంలో విఫలమైన మోదీ ప్రభుత్వంలోని ఎన్డీయే కూటమిలో ప్రస్తుతం అసంతృప్తి నెలకొందన్నారు. కూటమి తన మనుగడ కోసం కష్టపడుతోందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మోదీ శిబిరంలోని కొందరు నేతలు తమతో టచ్‌లో ఉన్నారంటూ బాంబు పేల్చారు. యూకే ఫైనాన్షియల్ టైమ్స్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని మోదీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో తీవ్ర అసంతృప్తి ఉంది. ఆ శిబిరంలోని కొందరు నేతలు మాతో టచ్‌లో ఉన్నారు. ప్రస్తుతం కూటమి మనుగడ కోసం కష్టపడుతోంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూలదోయొచ్చు' అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సారి ఇతరులపై ఆధారపడిన విషయం తెలిసిందే. 2014 తర్వాత తొలిసారి బీజేపీ మేజిక్ ఫిగర్ 272 సీట్లను దాటలేక పోయింది. ఇటీవలే వెలువడిన లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి సొంతంగా 240 సీట్లు మాత్రమే వచ్చాయి. దీంతో మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ 292 స్థానాలను కైవసం చేసుకుంది. ఇదే సమయంలో ఇండియా కూటమి పార్టీలకు 230కి పైగా సీట్లు రావడం మోదీ దూకుడుకు అడ్డుకట్ట పడినట్లైంది. ఇక చేసేదేమీ లేక కూటమి నేతల మద్దతుతోనే మోదీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం రాహుల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి ఏపీ సచివాలయానికి పవన్.. దారిపొడవునా అలా స్వాగతం...

మొదటి పేజి తరువాయి

ఆయన సచివాల యానికి చేరుకున్న వెంటనే సెక్రటరీలు, పోలీసు ఉన్న తాధి కారులు ఘనస్వాగతం పలికారు. సచివాలయం లో అడుగు పెట్టిన వెంటనే పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తరువాత సచివాలంలోని తన ఛాంబర్ ను పరిశీలించారు. ఇదిలా ఉంటే గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి అమరావతి మీదుగా సచివాలయానికి చేరుకునే మార్గం మొత్తం అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెంకటాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్‌లో డిప్యూటీ సీఎం పవన్‌కు ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేశారు అభిమానులు. ఆయన వచ్చే మార్గం మొత్తం పూలబాట పరిచారు. దారిపొడవునా రైతులు, కూటమి నేతలు, జనసైనికులు, వీరమహిళలు పూలు జల్లుతూ స్వాగతం పలికారు. కొందరు పవన్ వీరాభిమానులు పవన్ కోసం ప్రత్యేకంగా భారీ గజమాల సిద్ధం చేశారు. ఎన్నికల ఫలితాలు విడుదలై డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ కళ్యాణ్ తొలిసారి జూన్ 18న ఏపీ రాష్ట్ర సచివాలయానికి వెళ్లారు. అక్కడ తనకు కేటాయించిన చాంబర్ పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా సచివాలయంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలవనున్నారు. 2017 తర్వాత పవన్ సచివాలయానికి రెండవసారి వెళ్లనున్నారు. నాడు ఉద్దానం సమస్యలపై అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయి చర్చించారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి సచివాలయానికి వెళ్లిన పవన్.. రాష్ట్ర సచివాలయంలోని బ్లాక్-2లో తనకు కేటాయించిన ఛాంబర్‌ని పవన్ పరిశీలించారు. రేపు పంచాయతీరాజ్, గ్రామీణ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రిగా పవన్ బాధ్యతలు డిప్యూన్ టీ సీఎం పవకళ్యాణ్. అంతకంటే ముందు పవన్ కల్యాణ్‌కు %%స్వీకరించనున్నారు ప్లేస్ కేటగిరి, ఎస్కార్ట్ సెక్యూరిటీ పెంచింది ప్రభుత్వం. అలాగే బులెట్ ప్రూఫ్ కారును కూడా కేటాయించింది. మాజీ సీఎం జగన్ కాన్వాయ్?లో ఒకటైన బులెట్ ప్రూఫ్ వాహనాన్ని పవన్?కు కేటాయించారు. గతంలో ప్రభుత్వం కేటాయించిన వాహనం కాకుండా డిజైన్ చేయించిన బులెట్ ప్రూఫ్ వాహనాన్ని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఉపయోగించారు. స్టాండ్ బైలో ఉండే 2345 నంబర్ గల అదే బులెట్ ప్రూఫ్ వెహికల్?ను పవన్ కళ్యాణ్?కు కేటాయించినట్లు తెలుస్తోంది.

## బెంగాల్ రైలు ప్రమాదంపై మోడీ ప్రభుత్వానికి కాంగ్రెస్ 7 ప్రశ్నలు

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలోనే భారతీయ రైల్వే నిర్వహణలో 'నేరపూరిత నిర్లక్ష్యం' పేరుతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఏడు ప్రశ్నలను సంధించారు. బాలాసోర్‌లో ఘోర ప్రమాదం జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క కిలోమీటర్ కూడా కవచ్ సిస్టమ్‌ను ఎందుకు ఏర్పాటు చేయలేదని ఖర్గే ప్రశ్నించారు. అలాగే, రైల్వేలో దాదాపు 3 లక్షల ఖాళీ పోస్టులు గత దశాబ్ద కాలంలో భర్తీ చేయకుండా ఎందుకు ఉన్నాయని అడిగారు. ఎన్‌సీఆర్‌బీ నివేదికను ఉటంకించిన ఖర్గే.. 2017-2021 మధ్య కాలంలో రైలు ప్రమాదాల కారణంగా లక్ష మంది మరణించారు. ఈ మరణాలకు జవాబుదారీగా ఉండాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మానవశక్తి కొరత వల్ల లోకో పైలట్లు ఎక్కువ గంటలు పనిచేస్తున్నారు. ఇది కూడా ప్రమాదాలకు కారణమని రైల్వే బోర్డు స్వయంగా అంగీకరించింది. అలాంటపుడు పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదు? కమిషన్ ఆఫ్ రైల్వే సేఫ్టీ(సీఆర్ఎస్) సిఫారసుల పట్ల రైల్వే బోర్డు చూపిన నిర్లక్ష్యంపై విమర్శలను ప్రస్తావిస్తూ, సీఆర్ఎస్‌ను ఎందుకు బలోపేతం చేయలేదు? 'రాష్ట్రీయ రైల్ సురక్ష కోష్' ఆ నిధులను దారి మళ్లించారని, దానికోసం కేటాయించిన దాంట్లో 75 శాతం నిధులను ఎందుకు తగ్గించారు? ఆ డబ్బును రైల్వే అధికారులు అనవసర ఖర్చులు, సౌకర్యాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారు? అని ప్రశ్నించారు. స్లీపర్ క్లాస్‌లో ప్రయాణ ఖర్చులు పెరగడం, స్లీపర్ కోచ్‌లను తగ్గించడం వల్ల రద్దీ పెరిగిపోయి టికెట్లు క్యాన్సిల్ అవుతుండటంపై ఖర్గే యానికి ఈ ప్రమాదం ప్రత్యక్ష ఫలితమని ఖర్గే అన్నారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకునేంవిచారం వ్యక్తం చేశారు. రైల్ కోచ్‌లను తగ్గించాలని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణదుకు మోడీ ప్రభుత్వం రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్‌లో విలీనం చేయడం ఆశ్చర్యంగా ఉందని ఖర్గే తెలిపారు. రైలు ప్రమాదం జరిగినప్పుడల్లా మోడీ ప్రభుత్వ రైల్వే మంత్రి కెమెరాల కంటే వేగంగా సంఘటనా స్థలానికి చేరుకుని, అంతా బాగానే ఉన్నట్టు ప్రవర్తిస్తారని ఖర్గే విమర్శించారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
బుధవారం - 19 - జూన్ - 2024

# భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ గా రాజశేఖర్ రావు నియామకం!!






## వెన్నచర్ల జడ్పీ హైస్కూల్ కు అరుదైన గౌరవం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** ఉమ్మడి పాలమూరు జిల్లా లోని నాగర్ కర్నూల్ జిల్లా వెన్నచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బయో సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా సైన్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న టి రాజశేఖర్




రావు భారతీయ టెక్నో ఫెస్టివల్ నిర్వహణ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులయ్యారు. గుజరాత్ రాష్ట్రంలోని జూనాగర్ లో డాక్టర్ హరి భాయ్ గోదాని క్యాంపస్ లో ఈ నెలలో జరిగిన జాతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ 2024 కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా చెందిన టి రాజశేఖర్ రావు జాతీయస్థాయిలో సైన్స్ టెక్నో ఫెస్టివల్ నిర్వహణ డైరెక్టర్గా నియామకం కావడం పట్ల జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు మేధావులు రాజకీయ నాయకులు విద్యావేత్తలు ఆయనను అభినందించారు, విద్యార్థులలో సైన్స్ జిజ్ఞాసను పెంచే దిశగా భారతదేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తారు. వచ్చే సంవత్సరం జనవరి నెలలో మధ్యప్రదేశ్ లోని బుర్హాన్పూర్ లో భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు, బాల్యం నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకున్న రాజశేఖర్ బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. రాష్ట్ర దేశవ్యాప్తంగా పలు పోటీ పరీక్షలలో పాల్గొంటూ విజేతగా నిలుస్తున్నారు. ఇదే సైన్స్ ఫెస్టివల్ లో గత సంవత్సరం బంగారు పతకాన్ని సాధించారు రాజశేఖర్ రావు. వీటన్నిటిని పరిగణలోకి తీసుకున్న నిర్వాహకులు రాజశేఖర్ రావును రాష్ట్ర శాఖ డైరెక్టర్ గా ఎంపిక చేశారు , ఉష్ణోగ్రతను అదుపులో ఉంచడానికి ప్రభుత్వం అటవీ పెంపకాన్ని ప్రాధాన్యతగా తీసుకొని పలు కార్యక్రమాలు చేపడుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని విత్తనపు బంతులు తయారు చేయడంలో తన పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు. విత్తనం పంతులు తయారు చేయడం ఎంతో సులువైన కార్యక్రమంగా మోటివేషన్ చేస్తారు. విద్యార్థులు ఇష్టంగా విత్తన బంతులు తయారు చేయడంలో పాల్గొంటారని వారంటారు. జాతీయస్థాయిలో సైన్స్ టెక్నో ఫెస్టివల్ నిర్వహించే వ్యవస్థకు వారు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించడానికి డైరెక్టర్ గా నియమించడం హర్షించదగింది. సైన్స్ ప్రేమికుల ఆనందానికి అంతులేదు, ఈ సందర్భంగా రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ వి, జోషి, ఇస్రో శాస్త్రవేత్త దిలీప్ బట్టు, ఆల్ ఇండియా మ్యాథ్స్ గురు బి, ఎన్ రావు, జూనాగర్ మేయర్ గీతా బెన్ చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజు తో పాటు పలువురు ప్రశంసల వర్షం కురిపించారు,

## చెరువు, కుంటల శిఖం భూముల ఆక్రమణలపై తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన గంగపుత్ర మండల అధ్యక్షుడు కంతి హరికుమార్




మెట్పల్లి**(గౌతమ్ న్యూస్ ):** అధికారుల అలసత్వం అక్రమార్కులకు వరంగా మారిందని మెట్పల్లి మండలం గంగపుత్ర సంఘాల అధ్యక్షుడు కంతి హరికుమార్ ఆరోపించారు. మెట్పల్లి మండలం వెల్లుల్ల పెద్ద చెరువు కుంటల అన్యక్రాంతంపై మంగళవారం స్థానిక తాసిల్దార్ గారికి వినతి పవిత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో వెల్లుల్ల పెద్ద చెరువు కుంటలను యదేచ్ఛగా ఆక్రమించిన అక్రమార్కుల ఆక్రమణలు నేటికి నిరాటంకంగా కొనసాగుతున్నాయని, సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వదిలేయడంతో నేడు అవి కనుమరుగయ్యే దుస్థితి నెలకొందని అన్నారు. చెరువులు కుంటల పై ప్రభుత్వానికి లీజు రకము చెల్లిస్తూ జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు చెరువులు, కుంటల శిఖం భూముల ఆక్రమణలు తమ జీవనోపాధికి తీవ్రంగా గండి కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెల్లుల పెద్ద చెరువు, కుంటలపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న సుమారు 300 మత్స్యకార కుటుంబాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, దీనికంతటికి సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడమే ప్రధాన కారణమని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అధికారులు కనులు తెరిచి చర్యలకు ఉపక్రమించకపోతే, చెరువు కుంటల శిఖం భూములు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు లక్కంపల్లి రమేష్, తేల రాజయ్య, చిన్న రాజయ్య, నరసయ్య, నరేందర్, రమేష్ బొబ్బిలి, పెద్ద ముంజయ్య, రాజేశ్వర్, రాజేందర్, రాజేష్, శంకర్, భానుచందర్, శేఖర్, శ్రీనివాస్, సాగర్, స్థానిక సంఘం అధ్యక్షులు ధ్యావని పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## శంషాబాద్ ఎం పి డి ఓ కలసిన

చిలకమర్రి మహేందర్ ముదిరాజ్





శంషాబాద్ **(గౌతమ్ న్యూస్ ):** శంషాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గృహ జ్యోతి పథకం సమస్య ఉందని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్ .శంషాబాద్ ఎం పి డి ఓ గారిని కలిసి ప్రజా పాలనలో తీసుకున్నటువంటి అప్లికేషన్స్ అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలు అయ్యేవిదంగా చూడాలని చాలా ఊర్లల్లో కొంత మందికే 0 కరెంట్ అమలు అయ్యిందని ఇంకా ఉన్నటువంటి మిగిలిన అర్హులందరికీ అమలు చెయ్యాలని ఎం పి డి ఓ గారిని కలిసి ప్రతిగ్రామ పంచాయితీలో ఇదేపరిస్థితి ఉందని వివరించడం జరిగింది ప్రతి గ్రామ పంచాయతీలో కౌంటర్లు పెట్టి అర్హులందిరికి గృహ జ్యోతి పథకం అమలు అయ్యేవిదంగా చూడాలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్, విలేజ్ ప్రెసిడెంట్ జిల్లా ఆనంద్, గుగ్గిళ్ల శ్రీను, సురేందర్ పాల్గొనడం జరిగింది.

## సింగరేణిలో డ్యూటీ కి రాకుండా మాస్టర్ పడితే వేటు అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు

### సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం స్పష్టీకరణ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** సింగరేణి భవన్ : సింగరేణిలో డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారులపై కఠిన చర్యలు భూ గర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ సింగరేణి భవన్, జూన్ 18, 2024 సింగరేణి లో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళ్తున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూ గర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని.. దీనిపై ఆయా ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లంచ్ బ్రేక్ లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు/ ఫైళ్లు పెండింగ్ లో ఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు. గతంలో సింగరేణి ఆసుపత్రులలో, డిస్పెన్సరీలలో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని.. వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి , తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని.. కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు.

### కార్పోరేట్ లో 32 మంది ఆలస్యంగా

సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెంలోని సింగరేణి కార్పోరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని, భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా వచ్చిన 32 మంది ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖలకు పంపించారు. ఆయా విభాగాల అధిపతులు వారిని మందలించారు. ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదు చేయడం జరుగుతుందని సీఎండీ స్పష్టం చేశారు. ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జీఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

## అంగన్వాడి టీచర్ కుటుంబానికి 50 వేల చెక్కును అధించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబానికి 50 వేల రూపాయల చెక్కును రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అందజేశారు. మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఇటీవల హత్యకు గురైన అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి 50 వేళ రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ఐసీడీఎస్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## పూరి సురేష్ సేవలు ప్రశంసనీయం

### డాక్టర్ పూరి సురేష్ ను సన్మానించిన ఆర్యవైశ్యులు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** వనపర్తి జిల్లాకు చెందిన పూరి సురేష్ శెట్టి గత కొన్ని సంవత్సరాలు నుంచి సామాజిక కార్యకర్తగా సంఘసంస్కర్తగా అనేక కార్యక్రమాలు తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా 2019 సంవత్సరంలో ప్రపంచాన్ని వనికించిన కరోనా వైరస్ ప్రమాదం అని తెలిసి కూడా కరోనా బారిన పడ్డ అనేక కుటుంబాలను స్వయంగా వెళ్లి ఆదుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి, ప్రాణాలను లెక్కచేయకుండా కరోనా వైరస్ బాధితులకు ఆహారం పండ్లు పాలు పంపిణీ చేసి ఇటీవల కాలంలో డాక్టరేట్ గా గుర్తింపు పొంది ఆయన డాక్టరేట్ పట్టా తీసుకొని ఆర్యవైశ్య సంఘం నాయకులకు ఆయన ఆదర్శంగా నిలిచారు, పూరి సురేష్ శెట్టి కరోనా వైరస్ తో పాటు ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో ఆయనకంటూ సాటిలైరు ఇలాంటి సందర్భంలో వనపర్తి వర్తక సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఇంటికి వెళ్లి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్, ఉపాధ్యక్షుడు దోమ శివకుమార్, ట్రెజరర్ ఎల్ శెట్టి వెంకటేష్, కొండ కిషోర్ తదితరులు పూరి సురేష్ శెట్టిని సన్మానించి అభినందనలు తెలిపారు, పూరి సురేష్ శెట్టి రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఆర్యవైశ్య సంఘం నాయకులకు ప్రజలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు,

## వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.

ఏటూరునాగారం(కొండాయి)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: వర్షాకాలంలో వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి ప్రాణాష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులకు సూచించారు. మంగళవారం ఏటూరునాగారం మండలంలోని కొండాయి వరద ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో జరిగిన ఘటనలు పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, వరదల సమయంలో ఎలాంటి





ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంలో జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న కొండాయి గ్రామంలోకి వరద నీరు ఏ విధంగా వచ్చింది , ప్రవాహ ఉధృతి ఏ మేరకు ఉంది అనే అంశాలను స్థానిక తహసిల్దారును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని , గ్రామస్తులు సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కరించడానికి సులభంగా ఉంటుందని తెలిపారు. 35 లక్షల రూపాయల నిధులతో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొండాయి వంతెన పై జరుగుతున్న తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల తహసిల్దార్ జగదీశ్వర్ , పంచాయతీ కార్యదర్శి, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాలో వాగులను లూటీ చేస్తున్న ఇసుక దళారులు

### ములుగు జిల్లా బీఆర్ఎస్వి నాయకులు దుర్గం రాజ్ కుమార్.



ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ములుగు జిల్లాలోని వాగులలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక దళారులపై ఎలాంటి చర్యలు లేవని యదేచ్ఛగా ఇసుకను క్వారీలను ఏర్పాటు చేసి టన్నులకొద్దీ ఇసుకను తవ్వి అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని ములుగు జిల్లా టిఆర్ఎస్వి జిల్లా నాయకులు రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే దళారులకు స్వేచ్ఛనిచ్చిందని ఈరోజు అక్రమంగా వాగులలో నుండి ఇసుకను తరలిస్తుంటే మైనింగ్ అధికారులు ఇసుక మాఫియా ఇస్తున్న లంచాలకు ఆశపడి తూతూ మంత్రంగా చూడనట్టువ్యవహరిస్తున్నారని వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ అధికారులు క్వారీలను మూసివేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై లారీ ఓనర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న మంత్రి సీతక్క తన సొంత నియోజకవర్గంలో ఇలా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కానీ సీతక్క పట్టించుకోవడం లేదు రేవంత్ రెడ్డి కనీసం ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులను ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే కండ్లు మూసుకొని నిద్రపోతున్నాడని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే ఈ ఇసుక క్వారీలను ఆపకపోతే ఏజెన్సీ ప్రాంతాలలోని ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమాలను ప్రారంభిస్తామనితెలియజేశారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

## మహాజన సోషలిస్టు పార్టీ(మస్పాప్ )

### ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ పిలుపునిచ్చారు






నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** జులై 7 వరంగల్లో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ(మస్పాప్ )ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మంద పిచ్చయ్య మాదిగ పిలుపునిచ్చారు మంగళవారం నందిగామలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 30 సంవత్సరాల మార్పస్ ఆవిర్భావ దినోత్సవం జులై 7 వరంగల్లులో మాదిగల ఆత్మగౌరవ కవాత్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి నందిగామ నియోజకవర్గం నుండి ప్రతి గ్రామం నుంచి మాదిగలను వరంగల్ కు సిద్ధం చేయాలని ముఖ్య నాయకత్వం ప్రతి గ్రామాన్ని సమావేశాలు ఏర్పాటు చేసి నిర్మాణంతోపాటు చైతన్య పరచాలని కోరారు ఈ కార్యక్రమంలో మస్పాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కాపూడి రామారావు మాదిగ మార్పస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇందుమూరి విష్ణువర్ధన్ మాదిగ .మస్పాప్ జిల్లా ప్రచార కార్యదర్శి యద్దనపూడి ఏడుకొండలు మాదిగ మార్పస్ జిల్లా కార్యదర్శి జల్లి ఆనంద్ మాదిగ మార్పస్ , మస్పాప్ , నియోజవర్గ నాయకులు మంగళపూడి నిఖిల్ మాదిగ కోట బుల్లబ్బాయి మాదిగ మస్పాప్ నందిగామ మండల అధ్యక్షులు మంద యాకోబు మాదిగ వీరులపాడు మండల అధ్యక్షులు కొండూరి సంగయ్య మాదిగ కొమరవెల్లి బాబు మాదిగ దాసరి రాజేష్ మాదిగ కొమురవెల్లి కోటేశ్వరరావు మాదిగ ఏసుపోగు నాగేశ్వరావు మాదిగ

## గోర్ లంబాడి బాలికను

## హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** మైనర్ గోర్ గిరిజన బాలికను కిడ్నాప్ చేసి హత్యాచారం చేసి హతమార్చి, సజీవ దహనం చేసిన నిందితులను వెంటనే పట్టుకొని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్. కేసును నిర్లక్ష్యం చేసిన మియాపూర్ పోలీస్ స్టేషన్ లోని అధికారులను మెమో జారీ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్. మిస్సింగ్ కేసు దర్యాప్తు వేగం పెంచి స్పెషల్ కమిషన్ వేసి సిట్టింగ్ జడ్జి చేత విచారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని డిమాండ్. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి ఫోరెన్సిక్ రిపోర్ట్ లను బహిర్గతం చేయాలని డిమాండ్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోర్ గిరిజన మైనర్ బాలిక కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్. గోర్ గిరిజన ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలి, లేనియెడల అసెంబ్లీని ముట్టడించడానికి కూడా వెనుకడుగు వెయ్యదని గోర్ సేన డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోడ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మేమోరండం ఇవ్వడం జరిగింది. నడిగడ్డ తండా, మియాపూర్ లో బాణోత్ వసంత హత్య విషయంలో, పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికపై అమానుష ఘటన, అదిలాబాద్ లోని జాదవ్ గజెందర్ ఉపాధ్యాయుడి హత్య విషయంలో నేరస్తులపై యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడేలా/ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి అని గోర్ సేనా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో గోర్ సేనా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ హరిలాల్, ఉపాధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్, బయ్యారం మండల అధ్యక్షులు లావుడియా హరిలాల్, కురివి మండల అధ్యక్షుడు మునావత్ సురేష్, మాలోత్ కిరణ్ కుమార్, అజ్మీరా నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## 27వ మున్సిపల్ వార్డులో

## సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని

### కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన

### యువజన సంఘం నేత కోట శివశంకర్ వార్డు ప్రజలు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డులో ఇండ్ల మధ్యలో ఎయిర్టెల్ టవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎయిర్టెల్ టవర్ ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీ కమిషనర్ టీ. శేషాంజన్ స్వామికి 27వ వార్డు బస్తీ ప్రజలు టవర్ ఏర్పాటును ఆపాలని బస్తీలో వృద్ధులు చిన్నపిల్లలు అనారోగ్యంతో బాధపడే మహిళలు ఒంటరి మహిళలు వృద్ధులు ఉన్నారని వెంటనే 27 వ వార్డు బర్లిఫిట్ ఏరియాలో ఎయిర్టెల్ టవర్ నిలిపివేయాలని కొత్తగూడెం మున్సిపాలిటీ 27వ వార్డు బర్లిఫీట్ ప్రజలు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందించిన వారిలో బస్తీ ప్రజలు ,తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన నేత బోబ్బాల వెంకట్, బస్తీ ప్రజలు సంకెళ్ళ రామ్ బాబు, డిష్ సత్తి, ఏరువా రమేశ్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి క్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం

### జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్.

### వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలి.



ఏటూరునాగారం(ప్రాజెక్ట్ నగర్)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ప్రజల అందరి క్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ దివాకర టిఏస్ అన్నారు. మంగళవారం జిల్లా



కలెక్టర్ దివాకర్ టిఏస్ గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ వరద ముంపు గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగు వరద ప్రవాహ ఉధృతి పెరిగే సమయంలో గృహాలను విడిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉండే గ్రామాలు జాగ్రత్తగా ఉండాలని స్థానిక అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరదల కారణంగా జరిగిన ప్రమాదాన్ని వరద ఉధృతి తీరును స్థానిక గ్రామస్తులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ముంపుకు గురైన గ్రామస్తులు తమకు నూతన గృహాలను నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా వాటిపై అన్ని విధాలుగా అధికారులతో కూలంకషంగా చర్చించి తమ నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సరిగా కలెక్టర్ తమ గ్రామానికి రావడం తో ప్రాజెక్ట్ నగర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట తహసిల్దార్ సుజన్ కుమార్ , ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి , స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## తక్షణమే సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

### నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి మళ్ళీ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలి

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** నీట్ పరీక్ష పేపర్ లీకై విద్యార్థులకు అన్యాయం జరిగిన నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని అనుబంధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబెద్కర్ సెంటర్ నుండి నెహ్రూ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్ళి రహదారిపై బైఠాయించి దర్నా, రాస్తారోకో నిర్వహించడం జరిగింది.







ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నీట్ పరీక్షను వేంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. విద్యార్థులందరు రాత్రింబవళ్ళు నిద్రలు, తిండిహారాలు మని ఈ పరీక్ష రాశారన్నారు. ఈ యొక్క నీట్ పరీక్ష పేపర్ లీక్ అయిన సందర్భంగా చాల వరకు పెద, మధ్యతరగతి విద్యార్థులందరికీ తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన ప్రతి సారి తమ కల్లబొల్లి మాటలతో మోసాపూరితమైన హామీలతో విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. మెడికల్ పరీక్షల కోర్సులకు సంబంధించిన నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అక్రమాలపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో ఎన్ టి ఏ నిర్లక్ష్యంగా వివరించింది కాబట్టి పేపర్ లీకేజ్ అయింది. నేటి పరీక్షల నిర్వహణ బాధ్యతను ఎన్టిఏ ను తప్పించి రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పజెప్పాలి. జరిగిన స్కాంను బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. బిజెపి ప్రభుత్వం మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కలిసి లక్షల విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. దీనికి ప్రధానమంత్రి మోడీ బాధ్యత వహించి ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే రోజులలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై తక్షణమే సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలి అని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు పేరుమాండ్ల చరణ్ గౌడ్, పీడియాష్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, గూగులోత్ సూర్య ప్రకాష్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్, ఎన్ఎస్యూఐ మహబూబాబాద్ టౌన్ అధ్యక్షుడు బల్లెం చంటి, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి భానోత్ దేవేందర్, బానోతు దేవేందర్, భువనగిరి మధు, వి.జె.ఎస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, అసెంబ్లీ ప్రెసిడెంట్ మహేష్ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షుడు రమేష్ నాయక్, మహబూబాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి రాజీవ్, కేసముద్రం మండల అధ్యక్షుడు తరుణ్ నాయక్, కేసముద్రం మండల వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్, మండల జనరల్ సెక్రటరీ ప్రశాంత్ గౌడ్, ఎన్ఎస్యూఐ జిల్లా నాయకులు సతీష్ నాయక్, నాగరాజు, జ్యోతిబసు, సింహాద్రి, మహేష్, వెంకటేష్, తరుణ్ నాయక్, సాయి, వీరేందర్, మహేష్, మిగతా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తి అభివృద్ధి అందరి బాధ్యత!!

### పరిశుభ్రతై మన లక్ష్యం!!

### చెత్త సేకరణ కార్మికులకు సహకరించాలి!!



మిర్యాలగూడలో డంపింగ్ యార్డులో భారీగా పేరుకున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనపర్తి జిల్లా అతిపెద్ద జిల్లాగా అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉండంజలో ఉందని ఇలాంటి వనపర్తి పట్టణ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఎంతైనా ఉందని వనపర్తి 32 వ వార్డు కౌన్సిలర్ పెండేం నాగన్న పిలుపునిచ్చారు, ఎక్కడ చూసినా మున్సిపాలిటీ వార్డుల్లో అపరిశుభ్రత చెత్తాచెదారం నిండిపోయిందని ఇందుకోసం ప్రత్యేకంగా చెత్త సేకరణ టాక్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు చిత్త సేకరణకు వచ్చే ట్రాక్టర్ కార్మికులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు, తన 32 వ వార్డులో ప్రతిరోజు ప్రజల కోసం స్వార్థం లేకుండా చెత్త సేకరణతో పాటు మురుగు కాలువలు రోడ్లు పరిశుభ్రంగా ఉంచే విధంగా తాను నిరంతరం కార్మికుల ద్వారా పనిచేయిస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ కృషి చేస్తున్నానని ఇందుకోసం ప్రతి ఒక్కరు





సహకరించాలని ఆయన కోరారు, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాల నుంచి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగాలతో పాటు రెగ్యులర్ ఉద్యోగాలు కూడా భర్తీ కాకపోవడం మూలంగా మున్సిపాలిటీలో శానిటేషన్ సిబ్బంది కొరత మూలంగా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా చిత్త సేకరణ జరుగుతుందని ప్రతి ఒక్క ఇంటి యజమాని నెలకు 60 రూపాయలు చెత్త సేకరణకు వచ్చే ప్రైవేట్ కార్మికులకు చెల్లించి సహకరించాలని ఆయన కోరారు, రోజురోజుకు విస్తరిస్తున్న వనపర్తి మున్సిపాలిటీ భవనాలు నిర్మాణం ఇతర ప్రాంతాలను ప్రజలు వనపర్తిలో స్థానికంగా అన్ని విధాలంగా విద్యా, వైద్యం , రియల్ ఎస్టేట్ రంగాలలో రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో ఉన్న వనపర్తి మున్సిపాలిటీలో సిబ్బంది కొరత కొట్టుమిట్టాడుతుందని ఎక్కడ చూసినా మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉండడమే కాక ప్రజలు చెత్తను ఇండ్ల మధ్యల ఇష్టారాజ్యంగా వేయడం వల్ల దోమలు ఈగలు అనేకంట రోగాలు వచ్చే ప్రమాదం ఉందని ప్రస్తుత వర్షాకాల సీజన్లో ప్రజలు తమ తమ పరిసరాలతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం స్వచ్ఛభారత్ ద్వారా ఈ మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా చేయాలని ఆయన కోరారు, కొంతమంది తెలిసి తెలవక రాజకీయాల కోసం స్వార్థం కోసం ప్రతి ఇంటి నుంచి చిత్త సేకరిస్తున్న ఇంటి యజమానుల ద్వారా నెలకు 60 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించడం భావ్యం కాదని అన్నారు, మున్సిపాలిటీ దిన దినానికి అభివృద్ధి చెందడం వల్ల సరిపడ్డ శానిటేషన్ సిబ్బంది లేకపోవడం వల్ల ప్రైవేట్ కార్మికుల ద్వారా చిత్త సేకరణ కొనసాగుతుందని ఇందుకోసం ప్రతి ఇంటి యజమాని రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధి లక్ష్యంగా సహకరించాలని ఆయన కోరారు,

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా కోర్టు సముదాయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎన్డీయే కూటమిలోని నేతలు కొంతమంది తమతో టచ్‌లో ఉన్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ అన్నారు




కురవి (గౌతమ్ న్యూస్ ): ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... నరేంద్రమోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశముందన్నారు. కూటమి బలహీనంగా ఉందని, ఏ చిన్న సమస్య తలెత్తినా ప్రభుత్వం కూలిపోవచ్చంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే జరిగితే ఓ మిత్ర పక్షం మరో వైపు తిరగక తప్పదన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. ప్రధాని మోదీ విద్వేషాలను రెచ్చగొట్టి ఇప్పుడు ఫలితాలు పొంది ఉండొచ్చని అన్నారు. ఈసారి ప్రజలు ఆయన ఆలోచనను తిరస్కరించారని పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేని పరిస్థితులు ఉంటే కనుక ఇండియా కూటమి తప్పక మెజార్టీ దక్కించుకొని ఉండేదని వ్యాఖ్యానించారు. చేతులు కట్టేసిన పరిస్థితుల్లో తాము పోరాడామని రాహుల్ అన్నారు. ఆ సమయంలోనూ ప్రజలు ఇండియా కూటమికి మంచి స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. బీజేపీ పదేండ్లుగా అయోధ్య గురించే మాట్లాడుతూ వస్తోందని, కానీ అదే అయోధ్యలో ఆ పార్టీ ఓడిపోయిందని రాహుల్ గుర్తు చేశారు.

## 10 వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి!

మల్టీ జోన్-1 పరిధిలోని 19 జిల్లాల్లో ఏ క్షణమైనా ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం


హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ): రాష్ట్రంలోని మల్టీ జోన్-1(వరంగల్) పరిధిలోని 19 జిల్లాల్లో దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందనున్నారు. ఇందుకు సంబంధించి ఏ క్షణమైనా ఉత్తర్వులు వెల్లడి కావచ్చని సమాచారం. ఆ వెంటనే వారికి కేటాయించిన కొత్త స్థానాల్లో చేరనున్నారు. భాషా పండితులు, పీఈటీలతోపాటు సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ) కూడా ఆయా సబ్జెక్టు నిపుణులుగా పదోన్నతి పొందనున్నారు. ఉద్యోగోన్నతి పొందే మొత్తం టీచర్లలో 5,800 మందికిపైగా భాషా పండితులు, పీఈటీలే ఉన్నారు. రాష్ట్రంలోని భాషా పండితులు, పీఈటీల 15 ఏళ్ల కల ఫలిస్తూ.. స్కూల్ అసిస్టెంట్లుగా ఎట్టకేలకు పదోన్నతి పొందనున్నారు. మల్టీ జోన్-1లోని 19 జిల్లాల్లో సుమారు 4,900 మంది భాషా పండితులు, 900 మంది పీఈటీలు ఉన్నారు. అత్యధికంగా నిజామాబాద్‌లో 454 మంది భాషా పండితులు, ఖమ్మం జిల్లాలో 107 మంది పీఈటీలు పదోన్నతి అందుకోనున్నారు. దీంతో భాషా పండితులు.. స్కూల్ అసిస్టెంట్ భాషా ఉపాధ్యాయులు, పీఈటీలు.. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్లు అవుతారు. వారిలో నాలుగో వంతు మందికి రెండు ఇంక్రిమెంట్లు దక్కనున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో మల్టీ జోన్-2(హైదరాబాద్)లోని 14 జిల్లాల్లో కూడా పదోన్నతులు లభించనున్నాయి.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 312వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్ ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన గాజు చందు - లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుడు గాజు మని చరణ్ పుట్టినరోజు సందర్భంగా గాజు చందు - లక్ష్మీ ప్రసన్న దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 312వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజు చందు - లక్ష్మీ ప్రసన్న , గాజు మని చరణ్ , కృష్ణ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్ది కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ స్పీకర్ ఎంపిక.. రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో నేతల భేటీ



లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ అభ్యర్థుల పేర్లపై చర్చించేందుకు మంగళవారం సాయంత్రం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో బీజేపీ అగ్రనేతల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి హాజరైన వారిలో మనోహర్ లాల్ ఖట్టర్, భూపేందర్ యాదవ్, వీరేంద్ర కుమార్, పీయూష్ గోయల్, అన్నపూర్ణా దేవి, ఎస్ జైశంకర్, జేడీ(యు) లాలన్ సింగ్, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) నాయకుడు చిరాగ్ పాశ్వాన్ ఉన్నారు. లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభమైన రెండు రోజుల తర్వాత జూన్ 26న లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది చివర్లో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ వ్యూహంపై చర్చించేందుకు మహారాష్ట్ర బీజేపీ కోర్ గ్రూప్ ప్రత్యేక సమావేశం కూడా సాయంత్రం తర్వాత పార్టీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించాలని భావిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే, ఆశిష్ షెలార్, ఎంపీ అశోక్ చవాన్, మంత్రి గిరీష్ మహాజన్, ఇతర నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ ప్రధాన కార్యదర్శి (సంస్థ) బీఎల్ సంతోష్ కూడా హాజరయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## వైయస్ జగన్ కడప జిల్లా పర్యటన రద్దు. కారణమేమిటంటే..?



ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తొలిసారి తన సొంత నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు ప్రకటన విడుదలైంది. అయితే తాజాగా జగన్మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దైంది. ఈనెల 21, 22 నుంచి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటన రద్దు చేసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. కాగా.. ఏపీ అసెంబ్లీ సమావేశాల తేదీల్లో మార్పు జరిగింది. తొలుత జూన్ 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని భావించారు. అయితే తాజాగా జూన్ 21 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. జూన్ 21, 22 తేదీల్లో రెండురోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఈ 2 రోజుల సమావేశాల్లో ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు శాసనసభకు ఎక్కువసార్లు ఎన్నికైన, సుధీర్ఘ అనుభవం ఉన్న నేతను ప్రొటెం స్పీకర్‌గా ఎంపిక చేస్తారు. ఈ నేపథ్యంలో ప్రొటెం స్పీకర్‌గా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యవహరించే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌లో నగరీకరణతో ఏటికేడు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇది హైదరాబాద్ వాసులకు కాస్త ఉపశమనం కలిగించేది అయినప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం ఇంకా తగ్గలేదు. ఎండాకాలం లాంటి వాతావరణ పరిస్థితులే ఉన్నాయి. సాధారణ వర్షపాతం కన్నా ఎక్కువ వర్షాలే కురిసినప్పటికీ మళ్లీ రుతుపవనాలకు బ్రేక్ పడింది. అయితే, ఇది సర్వసాధారణమే అని, మరో వారంపాటు వాతావరణం ఇలాగే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. దీనికి కారణాలేంటి?

హైదరాబాద్: దేశంలోని పలు మెట్రో నగరాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. ఒకప్పుడు ఉష్ణోగ్రతలు కాస్త తక్కువగానే ఉండేవి. కానీ ఇటీవల వేడి మరీ ఎక్కువైపోతోంది. హైదరాబాద్‌లో పదేళ్లకోసారి 0.75 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత పెరుగుతోందని తాజాగా ఓ నివేదిక వెల్లడించింది. ఇలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న 10 మెట్రో నగరాల్లో హైదరాబాద్ కూడా ఉంది. ఢిల్లీ, పుణే, బెంగళూరు వంటి నగరాల సరసన మన హైదరాబాద్ కూడా చేరింది. ఢిల్లీ, పుణేలో ప్రతి పదేళ్లకోసారి 0.90 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతుండగా, బెంగళూరులో 0.81 డిగ్రీలు, నాసిక్‌లో 0.78 డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతోంది. అత్యధికంగా అహ్మదాబాద్‌లో ఏకంగా 1.06 డిగ్రీలు పెరుగుతుండగా, 1.02 డిగ్రీల పెరుగుదలతో జైపూర్ రెండో స్థానంలో ఉంది. ఐఐటీ భువనేశ్వర్‌కు చెందిన ప్రొఫెసర్లు సౌమ్య సత్యకాంత సేథీ, వినోద్ సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో ఈ మేరకు తేలింది. దేశంలోని 141 నగరాలపై వాళ్లు అధ్యయనం నిర్వహించారు.

### తీవ్ర ఇబ్బందులే...

ఉష్ణోగ్రతలు భారీగా పెరగడం వల్ల అనేక ఇబ్బందులుంటాయి. ముఖ్యంగా విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుంది. వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుంది. వేడి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు కూడా పెరిగిపోయి, మరణాలు కూడా సంభవిస్తుంటాయి.

### కారణాలివీ..

ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. ఇందుకు గ్రీన్ హౌజ్‌వాయువులు ముఖ్యకారణమని అందరికీ తెలిసిందే. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో ఉష్ణోగ్రతలు పెరగడానికి నగరీకరణ ప్రధాన కారణమని సౌమ్య సత్యకాంత చెబుతున్నారు. చెరువులు, కుంటలు ఎక్కువగా ఉంటే ఆ నీరు ఆవిరి కావడం వల్ల ఉష్ణోగ్రతలు కాస్త తగ్గి వాతావరణం చల్లగా ఉంటుంది. పట్టణీకరణతో భూ ఉపరితలంలో మార్పుల వల్ల సూర్యుడి నుంచి




వచ్చిన వేడి తిరిగి గగనతలంలోకి వెళ్లకుండా ఆగిపోతోంది. ఈ కారణాల వల్ల అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావం ఎక్కువగా ఉంటోంది. అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావం వల్ల నగరాల్లో భారీగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ ప్రభావం ఎక్కువగా పచ్చిక బయళ్ల స్థానంలో భవనాలు, పరిశ్రమలు నిర్మించడం వల్ల సూర్యుడి నుంచి వచ్చిన వేడి వాతావరణంలోకి తిరిగి వెళ్లకుండా భూమిపైనే ఉంటోందని పట్టణ వాతావరణ పరిశోధకుడు శబరీనాథ్ వివరించారు.

### రియల్ ఎస్టేట్ ప్రభావమేనా?

పశ్చిమ హైదరాబాద్ (గచ్చిబౌలి ప్రాంతం)లో ప్రధానంగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు విపరీతంగా పెరుగుతున్నాయి. అలాగే వాయవ్య హైదరాబాద్ అయిన పటాన్‌చెరు, బండ్లగూడ, ఆగ్నేయ దిశలోని బీఎన్ రెడ్డి నగర్, హయత్‌నగర్‌లో కూడా ఉష్ణోగ్రతలు రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్లే పెరుగుతున్నాయని శబరీనాథ్ వివరించారు.

### కాంక్రీట్ నిర్మాణాలు పెరగడం వల్లే..

నగరంలో భవన నిర్మాణాలు ఎక్కువ కావడం, భూగర్భ జలాలు భారీగా తగ్గుముఖం పట్టడం, పచ్చదనం తగ్గిపోవడం, చెరువులు, కుంటలు తగ్గిపోవడంతో ఉపరితల ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. దశాబ్దకాలంలో భవన నిర్మాణ కార్యకలాపాలు ఏకంగా 70 నుంచి 80 శాతం పెరిగాయి. ఈ క్రమంలో ఇటీవలి కాలంలో నగరంలో భారీగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అర్బన్‌హీట్ ఐలాండ్ ప్రభావంతో రాత్రి పూట ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువగానే నమోదవుతున్నాయి. చలికాలంలో కూడా నగర శివార్లతో పోలిస్తే ఉష్ణోగ్రతలు ఎక్కువగానే ఉంటున్నాయి. అందుకే వరదలు భవన నిర్మాణాలు పెరగడంతో నీటి ఎద్దడి తీవ్రమైంది. కాంక్రీట్ భవనాలు, సిమెంటు రోడ్ల వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా వరదలు సంభవిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. -బీవీ సుబ్బారావు, ప్రముఖ పర్యావరణవేత్త

### భవన నిర్మాణం పెరగడం వల్లే..

నగరంలో భవన నిర్మాణ కార్యకలాపాలు పెరగడం వల్లే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. సరైన ప్రణాళిక లేకపోవడంతో ఇబ్బడి ముబ్బడిగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. దీంతో నగరాలు కాంక్రీట్ అరణ్యాల మాదిరిగా మారుతున్నాయి. దీంతో సూర్యుడి నుంచి వచ్చే కిరణాలు వాతావరణంలోకి వెళ్లకుండా ఉపరితలంపైనే ఉండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.

# ఇకపై ప్రకటనలకు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి

### కేంద్ర ప్రసార మంత్రిత్వశాఖ ఉత్తర్వులు

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్ ) : ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలను జారీ చేయాలంటే... ప్రకటనలు ఇచ్చే వ్యాపార సంస్థలు, వ్యక్తులు ఇకపై స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవి మంగళవారం నుంచే అమలులోకి రానున్నాయి. ఈ నిబంధనను అమలు చేయడంలో ఇబ్బందులు తప్పకపోవచ్చని ప్రకటనకర్తలు, ప్రకటనల ఏజెన్సీల వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 'ప్రతి ప్రకటనతో తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలనే నిబంధన ఇబ్బందికరమైనదే, ప్రకటన ఇచ్చి ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వకపోయినా, సకాలంలో పంపించకపోయినా ప్రకటనను ప్రచురించడం కుదరదు. ఇతర సమస్యలూ ఎదురుకావచ్చు' అని ఓటీఎస్ అడ్వర్‌టైజింగ్ ఎండీ ఎన్.వెంకట్ జగదీష్ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో కొంత అనుకూలత కూడా ఉన్నట్లు చెప్పారు. ఒక మాదిరి నాణ్యత ఉన్న ఉత్పత్తులకు కూడా అత్యంత నాణ్యమైనవని, దీర్ఘకాలం మన్నుతాయని మరీ ఎక్కువగా చెప్పుకొంటూ ప్రకటనలు ఇవ్వడం ఇకపై సాధ్యం కాదని వివరించారు. ఆ మేరకు ప్రకటనలు జారీ చేసే సంస్థలపై ప్రభావం పడుతుందన్నారు. స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలనే నిబంధన ప్రభావం ఎలా ఉంటుందనేది ఇప్పుడే చెప్పలేమని, అమల్లోకి వచ్చిన తర్వాతే స్పష్టంగా తెలుస్తుందని మరికొన్ని వర్గాలు తెలిపాయి. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలతోపాటు ఇతర ప్రసార సాధనాల్లో వచ్చే ప్రకటనలపై ఎవరికైనా అభ్యంతరాలుంటే, వాటిని అడ్వర్‌టైజ్‌మెంట్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఏఎస్‌సీఐ) దృష్టికి తీసుకువెళ్లవచ్చు. ఈ సంస్థకు ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు. తన దృష్టికి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి 8-10 వారాల సమయంలో తగిన పరిష్కారాన్ని కనుగొనడానికి ఏఎస్‌సీఐ కృషి చేస్తుంది. ఈ మండలి సూచనలను ప్రకటనకర్తలు తప్పనిసరిగా పాటిస్తారు. ప్రకటనలపై ఫిర్యాదులను పరిష్కరించే యంత్రాంగం ఇప్పటికే ఉందని, ఇంకా స్వీయ ధ్రువీకరణపత్రం ఎందుకని ఇంతకుముందే కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఏఎస్‌సీఐ తీసుకువెళ్లింది. కానీ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉండటంతో... ఈ నిబంధన తప్పనిసరని కేంద్రం బదులిచ్చినట్లు సమాచారం. జారీ చేసిన ప్రకటనకు సంబంధించిన స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని కేంద్ర ప్రభుత్వ బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్‌లో, ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో ఏరోజుకారోజు అప్‌లోడ్ చేయాలి. ప్రకటన ఇచ్చేవారుగానీ, ప్రకటనల ఏజెన్సీగానీ సంతకం చేసిన స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని పోర్టళ్ల ద్వారా సమర్పించాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ప్రతిరోజూ




కొన్ని వేల సంఖ్యలో ప్రకటనలు ఇస్తుంటారు. వాటిని వివిధ మీడియా సంస్థలు ప్రచురిస్తాయి. అందువల్ల ఒకేరోజు ఇంత పెద్ద సంఖ్యలో స్వీయ ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయడం కష్టసాధ్యమని, సిస్టం క్రాష్ కావడం, సర్వర్ పని చేయకపోవటం వంటి సమస్యలు ఎదురు కావచ్చని ప్రకటనల ఏజెన్సీ ప్రతినిధి ఒకరు అభిప్రాయపడ్డారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన కొత్తలోనూ ఇలానే ఇబ్బంది పడినట్లు వెల్లడించారు. స్వీయ ధ్రువీకరణ పత్రం సమయానికి అందకపోయినా, దాన్ని సిస్టమ్‌లో అప్‌లోడ్ చేయడం సాధ్యం కాకపోయినా, ఆ ప్రకటన ప్రచురణ నిలిపివేయాల్సి ఉంటుందని, దానివల్ల ప్రకటనకర్తలు ఇబ్బంది పడతారని వివరించారు. ప్రకటనల పరిశ్రమపై దీని ప్రభావం పడుతుందన్నారు.

### సుప్రీంకోర్టు ఆదేశాలు ఇలా...

ప్రకటనకర్తలు, ప్రకటన ఏజెన్సీలు... పత్రికలు, మీడియాకు ప్రకటనలు ఇచ్చే ముందు స్వీయ ధ్రువీకరణపత్రం ఇవ్వాల్సి ఉంటుందని మే నెలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వర్సెస్ కేంద్రం (పతంజలి) కేసులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. తప్పుదారి పట్టించే ప్రకటనలను నియంత్రించడానికి 2022లో కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేయాలంది. తప్పుడు ప్రకటనల నియంత్రణకు పటిష్ఠమైన చట్టం లేనప్పుడు శూన్యాన్ని భర్తీ చేయడానికి కేబుల్ నెట్‌వర్క్ నిబంధన-7కు లోబడి ఉండేలా ప్రకటన జారీ చేస్తున్నట్లు స్వీయ ధ్రువీకరణ సమర్పించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఇకపై స్వీయ ధ్రువీకరణపత్రం లేకుండా ప్రకటన జారీ చేయరాదని, ప్రకటన జారీ చేసేవారికి జవాబుదారీతనం, బాధ్యత తప్పనిసరని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులిచ్చింది. డిజిటల్, ఇంటర్నెట్ ప్రకటనల కోసం కేంద్ర ప్రభుత్వ బ్రాడ్‌కాస్ట్ సేవా పోర్టల్‌తోపాటు ప్రెస్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లోనూ కొత్త ఫీచర్‌ను ప్రారంభించింది. తమ ప్రకటనలో తప్పుదోవ పట్టించే సమాచారం లేదని, అన్ని నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉందని, దీంతోపాటు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ నిబంధనలు-1994లోని నిబంధన-7కు, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఉందంటూఇండియా పేర్కొన్న నియమావళికి అనుగుణంగా స్వీయ ధ్రువీకరణ పత్రంలో పేర్కొనాల్సి ఉంటుంది. ప్రకటనదారు స్వీయధ్రువీకరణ పత్రాన్ని సమర్పించినట్లు ఆధారాన్ని సంబంధిత ప్రసారకర్తకు, ముద్రణదారుడికి, ప్రచురణకర్తకు అందజేయాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రకటన జారీ చేసే సంస్థ అధీకృత సంతకందారు స్వీయ ధ్రువీకరణపత్రం సమర్పించాల్సి ఉంటుంది. ఇది ప్రకటన ప్రామాణికతను, జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తుంది. అధీకృత సంతకందారు ఫోన్ నంబరు, ఈ-మెయిల్ వివరాలతో స్వీయ ధ్రువీకరణ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

# ఛత్తీస్‌గఢ్ కరెంటుతో.. 6 వేల కోట్ల భారం!

**తెలంగాణ విద్యుత్తు సంస్థలపై మోయలేని బరువు పడిందంటున్న ప్రభుత్వ వర్గాలు**

**యూనిట్ ధర రూ.3.90 మాత్రమేనని లెక్కలు**

**ట్రాన్స్‌మిషన్, లైన్‌చార్జీలు కలిపి తడిసి మోపెడు!**

**యూనిట్‌కు రూ.5.64 ఖర్చు అయినట్లు అంచనా**

**విద్యుత్తు కారిడార్ బుకింగ్‌తో అదనపు నష్టం**

**బుకింగ్‌ను రద్దు చేసుకున్నందుకూ పరిహారం**

**విద్యుత్తు ఒప్పందానికి ఆమోదం తెలపని ఈఆర్సీ**

హైదరాబాద్, : గత బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఛత్తీసగఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలు చేయడం ద్వారా తెలంగాణ విద్యుత్తు సంస్థలపై పెనుభారం పడిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయంతో సుమారు రూ.6 వేల కోట్ల మేర ఆర్థికభారం పడినట్లు అంచనా వేశాయి. ఒప్పందం ప్రకారం యూనిట్ ధర రూ.3.90 మాత్రమేనని చెబుతున్నప్పటికీ.. ఛత్తీసగఢ్ నుంచి విద్యుత్తు తెలంగాణకు చేరేటప్పటికి అయిన ఖర్చుతో కలిపి ఆ ధర భారీగా పెరిగిపోయిందని అంటున్నాయి. ఆ రాష్ట్రం నుంచి తెలంగాణ ఇప్పటివరకు 17,996 మిలియన్ యూనిట్ల విద్యుత్తును కొనుగోలు చేసింది. ఇందుకోసం రూ.7,719 కోట్లు చెల్లించింది. అయితే ఇంకా చెల్లించాల్సిన బకాయిలు రూ.1,081 కోట్లు ఉన్నాయి. దీంతోపాటు ట్రాన్స్‌మిషన్, లైన్ చార్జీలు రూ.1,362 కోట్లు అయ్యాయి. ఇలా వీటన్నింటినీ లెక్కలోకి తీసుకుంటే ఒక్కో యూనిట్‌కు ఖర్చు రూ.5.64 వరకు అవుతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అంటే.. విద్యుత్తు కొనుగోలు చేసిన ధర కంటే చార్జీల రూపంలోనే రూ.3,110 కోట్ల అదనపు భారం పడినట్లయిందని గుర్తు చేస్తున్నాయి. ఇదిలా ఉండగా.. బకాయిల విషయంలోనూ రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఇంకా తేలలేదు. రూ.1081 కోట్ల బకాయిలున్నట్లు తెలంగాణ చెబుతుండగా.. ఛత్తీసగఢ్ విద్యుత్తు



సంస్థలు మాత్రం రూ.1715 కోట్ల బకాయిలున్నట్లు లెక్క చూపుతున్నాయి. ఈ బకాయిల వివాదంపై ఛత్తీసగఢ్ ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ అప్పిలేట్ ట్రైబ్యునల్‌కు ఫిర్యాదు కూడా చేసింది. వాస్తవానికి ఛత్తీసగఢ్ విద్యుత్తు ఏనాడూ సక్రమంగా సరఫరా కాలేదు. 2017 సంవత్సరం చివర్లో అందుబాటులోకి వచ్చిన ఈ విద్యుత్తు సరఫరా.. మొదలైనప్పటి నుంచీ అరకొరగానే జరిగింది. ఎన్నడూ వెయ్యి మెగావాట్లు సాఫీగా రాలేదు. ఇలా ఆశించిన సరఫరా లేకపోవడంతో తెలంగాణ డిస్కమ్‌లు తిరిగి బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలు చేయాల్సివచ్చింది. దాంతో 2017 నుంచి 2022 వరకు విద్యుత్తు సంస్థలపై అదనంగా రూ.2083 కోట్ల భారం పడింది. 2022 ఏప్రిల్ నుంచి ఈ విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.

### కారిడార్ బుకింగ్‌తో అదనపు నష్టం..

ఛత్తీసగఢ్ నుంచి విద్యుత్తును తెచ్చుకునేందుకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్)తో వెయ్యి మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు కారిడార్‌ను తెలంగాణ బుక్ చేసుకోవాల్సి వచ్చింది. ఈ కారిడార్ కూడా విద్యుత్తు సంస్థలను మరింత రుణభారం లోకి నెట్టిందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. బుకింగ్ ఒప్పందం ప్రకారం.. విద్యుత్తు తెచ్చుకున్నా, తెచ్చుకోకపోయినా పీజీసీఐఎల్‌కు సరఫరా చార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. ఈ లెక్కన విద్యుత్తు సరఫరా నిలిచిపోయాక కూడా రూ.638 కోట్లను అదనపు చార్జీల రూపంలో చెల్లించాల్సి వచ్చింది. వీటికితోడు గత ప్రభుత్వం కారిడార్ల బుకింగ్ విషయంలో చేసిన తప్పిదంతో మరింత నష్టం వాటిల్లిందని పేర్కొంటున్నాయి. ఛత్తీసగఢ్ నుంచి విద్యుత్తు సరఫరాకు కేవలం వెయ్యి మెగావాట్ల కారిడార్ సరిపోతుండగా.. నాటి ప్రభుత్వం మరో వెయ్యి మెగావాట్ల విద్యుత్తు సరఫరాకు కూడా అడ్వాన్సుగా కారిడార్ బుక్ చేసింది. అయితే.. ఛత్తీసగఢ్ విద్యుత్తు లభించే అవకాశం లేదని ఈ కారిడార్‌ను అర్ధాంతరంగా రద్దు చేసుకుంది. కానీ, ఈలోగానే జరగాల్సిన నష్టం జరిగింది. బుక్ చేసుకున్నందుకుగాను పరిహారం కింద రూ.261 కోట్లు చెల్లించాలని పీజీసీఐఎల్.. తెలంగాణ డిస్కమ్‌లకు నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందంతోనే ఈ సమస్య తలెత్తిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఛత్తీసగఢ్ విద్యుత్తు కొనుగోలు ఒప్పందానికి తెలంగాణ ఈఆర్సీ ఇప్పటివరకు ఆమోదముద్ర వేయలేదు. దీంతో.. ఈఆర్సీ ఆమోదం లేకుండా ఛత్తీసగఢ్‌కు చెల్లించిన వేల కోట్ల రూపాయలను అడ్డదారి చెల్లింపులుగానే పరిగణించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.